# Tele Light

BSNLEU

*Publisher:* **J. SAMPATH RAO** *Editor:* **P. ASOKA BABU**

**House Journal of B.S.N.L. Employees Union,
Andhra Pradesh Circle Branch**

**APRIL 2009**


## మంచి వేతన ఒప్పందం సాధించేందుకై పోరాటాలకు సిద్ధం కండి!

1.1.2007 నాటి మూలవేతనానికి 68.8 శాతం డి.ఎ., దానిపై 30 శాతం వేతన పెరుగుదలతో బిఎస్ఎన్ఎల్‌లోని అధికారుల వేతనాలు సవరిస్తూ 5.3.2009న మేనేజ్‌మెంట్ ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వులలో 50% డి.ఎ. మూలవేతనంతో 1.1.2007న కలిపిన దానిని లెక్కలోకి తీసుకోలేదు. ప్రభుత్వం 2.4.2009న తిరిగి మరొక ఉత్తర్వు జారీచేస్తూ 50% డి.ఎ. మూలవేతనంతో కలిపితే వచ్చేదాన్ని లెక్కలోకి తీసుకొంటూ డి.ఎ.ని 78.2%గా తీసుకొని 1.1.2007 నాటి మూలవేతనంపై ఇవ్వాలని నిర్ణయించింది. ఈ విధంగా అధికారులు మరోసారి అరియర్స్ తీసుకొంటారు. అధికారుల వేతన సవరణ కంటే ముందుగానే వుద్యోగులు వేతన సవరణ ఒప్పందం కుదుర్చుకొని ఉంటే అధికారులకి ఎక్కువ వేతన పెరుగుదల, ఉద్యోగులకి తక్కువ వేతన పెరుగుదల మేనేజ్‌మెంట్ ఇచ్చి వుండేది. ఈ రకమైన మోసాన్ని నివారించటానికే అధికారుల వేతన సవరణ జరిగేదాకా వేచి చూడాలని, వారి వేతన సవరణ జరిగిన తరువాత అధికారులతో సమానమైన వేతన పెరుగుదలని సాధించాలని బిఎస్ఎన్ఎల్ఇయు నిర్ణయించింది. సిపిఎస్‌టియు ఆధ్వర్యంలో ఇతర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులతో కలిసి పోరాటం చేయటం ద్వారా బిఎస్ఎన్ఎల్ఇయు వేతన ఒప్పందం కాల పరిమితిని 10 సం॥ల నుండి 5 సం॥లకు తగ్గిస్తూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా 1.5.2008న ఉత్తర్వులు జారీ చేయించగలిగింది. ఈ ఉత్తర్వుల తరువాత అధికారుల వేతన సవరణ కమిటి, ప్రభుత్వం మరియు బిఎస్ఎన్ఎల్ అధికారుల వేతన సవరణ కాలపరిమితిని ఏమీ పేర్కొనకుండా భవిష్యత్తుకు వదిలివేశాయి. (అధికారులకు ఈ కాలపరిమితిని ప్రభుత్వం నిర్ణయించవలసి వుండగా, ఉద్యోగులకు గుర్తింపు పొందిన యూనియన్‌తో మేనేజ్‌మెంట్ చేసుకొనే ఒప్పందం ప్రకారం కాలపరిమితి వుంటుంది.)

2.4.2009న బిఎస్ఎన్ఎల్ఇయుతో జరిగిన వేతన చర్చలలో మేనేజ్‌మెంట్ 10 సం॥ల కాలపరిమితికి 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్‌ని అంగీకరించేలా యూనియన్‌కి ఎరవేసింది.

అయితే బిఎస్ఎన్ఎల్ఇయు వేతన సవరణ 5 సం॥ల కాలపరిమితితో ఉండాలనీ, అధికారులతో సమానమైన వేతనం పెరుగుదల ఉండాలనీ కృత నిశ్చయంతో వుంది.

ఈ రకమైన వేతన ఒప్పందాన్ని సాధించగలిగితే ఉద్యోగుల వేతనాలు 1.1.2007న ఒకసారి మరల 1.1.2012న మరోసారి సవరించబడతాయి. కానీ ఒకవేళ 10 సం॥ల వేతన ఒప్పందాన్ని అంగీకరిస్తే మన వేతనాలు 2017లో సవరించబడతాయి.

అధికారుల వేతన సవరణకు 10 సం॥ల వేతన ఒప్పంద నిబంధన ఏదీ లేనపుడు మేనేజ్‌మెంట్ అధికారులకు వేతన ఒప్పందం 10 సంవత్సరాలేనని దాన్ని మీకు వర్తింపజేస్తామని పేర్కొనటం ఎంతవరకు సబబు? దురదృష్టవశాత్తు 6.4.2009న ఎన్ఎఫ్‌టిఇ/ఎఫ్ఎన్‌టిఓలు మేనేజ్‌మెంట్‌ను కలిసి వేతన ఒప్పందం 5 సం॥లుగా లేకపోయినా ఫరవాలేదన్నట్లు పేర్కొన్నాయి. వేతన ఒప్పందంలో ఎలాంటి కాలపరిమితి పేర్కొన వద్దని చెప్పాయి.

డిపిఇ ఉత్తర్వుల ప్రకారం 5 సం॥ల కాలపరిమితితో వేతన ఒప్పందాలు కుదరవలసి ఉండగా, వారు ఇలాంటి ప్రతిపాదనలు చేయడంలో ఉద్దేశ్యం ఒక్కటే- 'ఉద్యోగుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా మేనేజ్‌మెంట్‌తో కుమ్మక్కు కావటం.'

సిఎండితో సహా అధికారులందరికీ 30% ఫిట్‌మెంట్‌కే అంగీకారం జరిగినా నిజానికి మరోరకంగా అత్యున్నత స్థాయిలోని జి.ఎం., డైరెక్టర్, సిఎండిల వేతన పెరుగుదల 40% నుంచి 71%గా ఉంది. కనుకనే 8.4.2009న జరిగిన వేతన చర్చలలో బిఎస్ఎన్ఎల్ఇయు ఉద్యోగులకు వేతన పెరుగుదల ఉన్నతస్థాయిలోని అధికారులతో సమానంగా వుండాలని వేతన ఒప్పంద కాలపరిమితి 5 సం॥లుగానే వుండాలని డిమాండు చేసింది.

ఈ డిమాండ్ల సాధన కోసం ఉద్యోగులందరు కలిసి కట్టుగా పోరాటాలకు ఉద్యమించాలని బిఎస్ఎన్ఎల్ఇయు పిలుపునిస్తోంది.

# బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల వేతన సవరణ నిజంగానే ఆలస్యమయిందా?

### ఉపోద్ఘాతం

ఉద్యోగుల ప్రయోజనాలను ఏమాత్రం పట్టించుకోని, వారి ప్రయోజనాల పట్ల ఏమాత్రం ఇష్టంలేని కొన్ని శక్తులు వేతన సవరణను బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్ యూనియన్ అనవసరంగా ఆలస్యం చేస్తోందని ఒక పెద్ద వ్యతిరేక ప్రచారాన్ని లేవనెత్తు తున్నాయి. ఈ శక్తులు కొన్ని వాస్తవాలను ఉద్దేశ్యపూర్వకంగా దాచేసి, గుర్తింపు పొందిన యూనియన్‌కు వ్యతిరేకంగా ప్రచారానికి ఒడిగడుతున్నాయి. అందువల్ల ప్రభుత్వరంగ సంస్థలలోని ఉద్యోగుల వేతన సవరణలో అనుసరించే విధానాన్ని అందులోని వాస్తవా లను ఉద్యోగుల దృష్టికి తీసుకురావాల్సిన అవసరం వుంది.

### కేంద్ర ప్రభుత్వోద్యోగుల వేతన సవరణ

కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగుల వేతన సవరణ (వారు అధికారులైనా, ఉద్యోగులైనా) వేతన సంఘం ఇచ్చిన నివేదిక ఆధారంగా జరుగుతుంది. ఇంతవరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణల కోసం ఆరు వేతన సంఘాలు నియమించ బడ్డాయి. ఇటీవల నివేదిక నిచ్చిన ఆరవ వేతన సంఘం సిఫార్సుల ఆధారంగా సవరించబడిన వేతన స్కేళ్ళు 1.1.2006 నుండి అమలు చేయబడ్డాయి. ఆరవ వేతన సంఘం నివేదిక ఆధారంగా ఇచ్చిన ఉత్తర్వులు ప్రభుత్వం 29.8.2008న ఇచ్చింది. అంటే దాదాపు రెండు సంవత్సరాల ఎనిమిది నెలల తర్వాత ఉత్తర్వులు వచ్చాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎటువంటి మధ్యంతర భృతి ఇవ్వబడలేదు.

### కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో వేతన సవరణ విధానం

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణతో పోలిస్తే కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల వేతన సవరణ పూర్తి భిన్నంగా వుంటుంది. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలోని అధికారుల వేతన సవరణ విషయంలో దానికోసం ప్రభుత్వం నియమించిన వేతన సవరణ కమిటీ నివేదిక ఆధారంగా ఉత్తర్వులు ఇవ్వబడతాయి. కాగా సి&డి ఉద్యోగుల వేతన సవరణ మాత్రం మేనేజ్‌మెంటుకు, గుర్తింపు పొందిన యూనియన్‌కు మధ్య జరిగే చర్చల ఆధారంగా కుదిరే ఒప్పందం ప్రకారం ఉంటుంది. ఈ వేతన సవరణ చర్చలు ప్రభుత్వం ఇచ్చే మార్గదర్శకాల ఆధారంగా జరుగుతాయి.

అందువల్ల కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో వేతన సవరణ అధికారులకు, ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వోద్యోగులకు వలే ఒకేసారి జరుగదు. అయితే వేతన సవరణ జరగాల్సిన తేదీ మాత్రం అధికారులకూ, ఉద్యోగులకు ఒకటిగానే ఉంటుంది (బిఎస్ఎన్ఎల్ వేతన సవరణ 1.1.2007 నుంచే వుంటుంది). కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో సి&డి ఉద్యోగులకు ఇంతవరకు ఆరుసార్లు వేతన సవరణలు జరిగాయి. ఆరవ వేతన సవరణ 1.1.1997న జరిగింది. 1.1.1997 నుండి జరిగిన వేతన సవరణ అగ్రిమెంట్లు అన్నీ 2000 సంవత్సరంలోనే సంతకాలు జరిగాయి. 1.1.1997 నుండి అమలులోనికి వచ్చిన వేతన సవరణ సంతకాలు ఓఎన్‌జిసిలో 12.7.2000న జరుగగా, సెయిల్‌లో సంతకాలు 23.7.2001న జరిగాయి.

### ఉద్యోగ వ్యతిరేక మార్గదర్శకాలు

కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలోని అధికారులకూ, ఉద్యోగులకూ ఏడవ వేతన సవరణ 1.1.2007 నుండి జరుగ వలసి వుంది. ఈ ఏడవ వేతన సవరణ కోసం జరుగవలసిన చర్చలకు కొన్ని మార్గదర్శకాలను నిర్దేశిస్తూ ప్రభుత్వం వుత్తర్వులు జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు డి.పి.ఇ (డిపార్ట్ మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్) ఉత్తర్వు 2(7)/2006-డిపిఇ (డబ్ల్యుసి)- జిఎల్-XIV ద్వారా 9 నవంబరు 2006న ఇవ్వ బడ్డాయి. ఈ ఉత్తర్వులు సహజంగానే ఉద్యోగులకు వ్యతిరేకంగా వున్నాయి.

### గత అనుభవాల పరిశీలన

బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ముఖ్య భూమిక వహిస్తున్న కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల యూనియన్ల సమాఖ్య (సిపిఎస్‌టియు) పైన జారీ చేయబడిన మార్గదర్శకాలను పరిశీలించి తగు వ్యూహాలను తయారుచేసింది. 1.1.1997లో జరిగిన ఆరవ వేతన సవరణలో అధికారులకు ఎక్కువ వేతన వృద్ధి ఇచ్చి, ఉద్యోగులకు తక్కువ వేతన వృద్ధి చేసినట్లు సిపిఎస్‌టియు గుర్తించింది. దీనివల్ల ఉద్యోగులకు అన్యాయం జరిగిందని గుర్తించింది. ఆరవ వేతన సవరణకు ముందు ఉద్యోగుల కనీస వేతనానికి (గ్రూపు-డి కనీస మూల వేతనం), అధికారుల అత్యధిక వేతనానికి (సిఎమ్‌డి గరిష్ట మూల వేతనం) ఉన్న వ్యత్యాసం 1:4.7 కాగా ఆరవ వేతన సవరణ తరువాత ఈ వ్యత్యాసం 1:7గా పెరిగిందనీ, అధికారులకు ఎక్కువ మేలు జరిగిందనీ గుర్తించారు. 1.1.2007 నుండి జరుగవలసిన ఏడవ విడత వేతన సవరణలో ఈ వైరుధ్యాన్ని సవరించడానికి తగిన పోరాటం చేయాలని సిపిఎస్‌టియు నిర్ణయించింది. కానీ ఉద్యోగుల వేతన సవరణలు ముందుగా జరిగి, ఆ తరువాత అధికారుల వేతన సవరణ జరిగితే, అధికారులకు వేతన వృద్ధి ఎక్కువగా వుంటే, ఉద్యోగుల వేతన ఒప్పందాలు ముందుగానే కుదిరిన కారణంగా ఏమీ చేయలేని పరిస్థితి ఎదురవుతుంది. అందువల్లనే సిపిఎస్‌టియు జాగ్రత్తగా

ఆలోచించి అధికారుల వేతన సవరణలు జరిగిన తరువాతనే ఉద్యోగుల వేతన చర్చలలో పాల్గొనాలనీ తద్వారా అధికారుల వేతనవృద్ధిని బేరీజు వేసుకొని ఉద్యోగుల వేతనాల వృద్ధిని డిమాండ్ చేయవచ్చనీ నిర్ణయించింది.

1971 నుండి 1996 వరకు వున్న 25 ఏళ్ళ కాలంలో ప్రతి ఐదు సంవత్సరాలకొక పర్యాయం వేతన సవరణ జరిగింది. అయితే ఆరవ వేతన సవరణ మాత్రం ప్రభుత్వం పైన ప్రపంచబ్యాంకు విధించిన షరతుల కారణంగా పది సంవత్సరాలుగా జరిగింది. కనుక ఈ పర్యాయం జరిగే వేతన సవరణ ఐదు సంవత్సరాలుగా వుండేలాగా పోరాటం చేయాలని సిపిఎస్‌టియు నిర్ణయించింది.

## వేతన సవరణ కోసం పోరాటాలు

పైన పేర్కొన్న అంశాలను, ఇతర అంశాలనూ పరిగణనలోనికి తీసుకొన్న అనంతరం ఈ క్రింది డిమాండ్ల సాధన కోసం పోరాటాలు నిర్వహించాలని సిపిఎస్‌టియు నిర్ణయించింది.

1) ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడుల ఉపసంహరణ/ప్రైవేటీకరణ జరుపరాదు.
2) వేతన ఒప్పందపు కాలపరిమితి 10 సంవత్సరాలకు బదులుగా 5 సంవత్సరాలే వుండాలి.
3) అధికారులకూ, ఉద్యోగులకు ఉన్న వేతనాల వ్యత్యాసం 1997 నాటి వేతన ఒప్పందాల కంటే ముందు ఉన్నట్లుగా 1:4.7గా పునరుద్ధరించాలి.
4) సాంవత్సరిక ఇంక్రిమెంట్లు మూలవేతనంపై పర్సెంటేజీ రూపంలో ఇవ్వాలి.
5) కేంద్ర ప్రభుత్వ స్కేల్సు పాటిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలకు 50% డి.ఎ. విలీనం 1.4.2004 నుండి ఇవ్వాలి (పారిశ్రామిక స్కేళ్ళు అమలులో వున్న బిఎస్ఎన్ఎల్‌లో డి.ఎ. 50% చేరిన 1.1.2005 నుండి డి.ఎ. విలీనం చేయాలి.
6) నష్టాలలో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను ఆర్థికంగా, విధానపరంగా బలోపేతం చేసే విధానాలు ప్రభుత్వం ప్రకటించాలి. ఆయా సంస్థలలో పనిచేసే ఉద్యోగులకు సైతం వేతన సవరణ జరగాలి.
7) కాంట్రాక్టు పనివారికి సైతం వేతన సవరణ చేయాలి. వారికి సంస్థలోని కనీస వేతనం, ఇతర ప్రయోజనాలు ఎంత వుంటే అంత వేతనం ఇవ్వాలి.
8) ఉద్యోగుల ఖాళీలను శాశ్వత ఉద్యోగులతో వెంటనే భర్తీ చేయాలి.

ఈ డిమాండ్ల సాధన కోసం అనేక పోరాటాలను సిపిఎస్‌టియు నిర్వహించింది. ఈ పోరాటాలన్నింటిలోనూ బిఎస్ఎన్ఎల్ వుద్యోగులు పాల్గొనేలా బిఎస్ఎన్ఎల్ఇయు స్ఫూర్తి కలిగించగలిగింది. చివరగా 7.5.2008న ఒక రోజు సమ్మె నిర్వహించాలని సిపిఎస్‌టియులోని అన్ని యూనియన్లు సమ్మె నోటీసు జారీ చేశాయి. 7.5.2008న తలపెట్టిన సమ్మె నోటీసు ఫలితంగా ప్రధానమంత్రి సిపిఎస్‌టియు ప్రతినిధులతో 28.4.2008న సమావేశం జరిగింది. కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)కి చెందిన పొలిట్‌బ్యూరో సభ్యుడు కా॥ సీతారాం ఏచూరి ఈ ప్రతినిధి బృందంతో పాటు చర్చలలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి ఇచ్చిన హామీతో 7.5.2008న తలపెట్టిన సమ్మెను సిపిఎస్‌టియు వాయిదా వేసుకుంది.

## వేతన సవరణలో సాధించిన విజయాలు

పైన పేర్కొన్న సమావేశంలో ప్రధానమంత్రి ఇచ్చిన హామీ ఫలితంగా డిపిఇ తన ఉత్తర్వు నెం. 2(7)/06-డిపిఇ (డబ్ల్యుసి)-జిఎల్/VI తేది 1.5.2008 ద్వారా తమతమ మంత్రిత్వ శాఖ అనుమతితో ఆయా ప్రభుత్వరంగ సంస్థల యాజమాన్యాలు వేతన ఒప్పందాలు ఐదు సంవత్సరాలకే కుదుర్చుకోవచ్చని పేర్కొంది.

ఈ విధంగా కార్మిక వ్యతిరేకమైన 10 సంవత్స రాలకొక పర్యాయం వేతన ఒప్పందం అన్న కండీషన్‌ను వామపక్షాల మద్దత్తుతో, ప్రభుత్వరంగ సంస్థలలో ఉద్యోగులందరి మద్దతుతో, సిపిఎస్‌టియు ఆధ్వర్యంలో 5 సంవత్సరాల వేతన ఒప్పందానికి వీలుగా ఉత్తర్వు సాధించుకోవడం జరిగింది.

ఇదే విధంగా సిపిఎస్‌టియు ఆధ్వర్యంలో జరిగిన సమైక్య పోరాటాల ఫలితంగా 1.1.2007 నుండి 50% డి.ఎ. విలీనానికై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే లాభాలలో తగ్గుదలను సాకుగా చూపుతూ, బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు ఈ ఉత్తర్వుల అమలును నిలుపుదల చేయడానికి ప్రయత్నించింది. కాని అధికారుల, ఉద్యోగుల సమైక్య పోరాటాల ఫలితంగా బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు ఈ అంశంపై ఉత్తర్వులు ఇవ్వక తప్పలేదు.

మూలవేతనంపై క్యుములేటివ్ పద్ధతితో ఇంక్రిమెంటు పర్సెంటేజ్ రూపంలో ఇవ్వాలన్న డిమాండ్ వాస్తవ రూపం దాల్చటంలోనూ బిఎస్ఎన్ఎల్ఇయు సమైక్య పోరాటాలను నిర్వహించటం ద్వారా ప్రధానపాత్ర వహించగలిగింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకూ, కేంద్ర ప్రభుత్వరంగ అధికారులకూ ఈ విధమైన ఉత్తర్వులు ఇదివరకే వెలువడ్డాయి. (క్యుములేటివ్ పద్ధతిలో మూలవేతనంపై ఇంక్రిమెంటు అంటే ఉదాహరణకు మూలవేతనం ఒక ఉద్యోగికి రూ. 20,000 వుంటే ఇంక్రిమెంటు రేటు 3% వుంటే, ఆ ఉద్యోగి ఇంక్రిమెంటు మొదటి సంవత్సరం రూ. 600 అవుతుంది. రెండవ సంవత్సరం రూ. 20,600 మూలవేతనం పై 3% ఇంక్రిమెంటు ఇవ్వాల్సి వుంటుంది.)

ఈ రకంగా వేతన ఒప్పందం జరగటానికి ముందే రెండు ప్రధానమైన డిమాండ్లను 1) వేతన ఒప్పందపు కాలపరిమితి 10 సంవత్సరాల నుండి 5 సంవత్సరాలకు తగ్గించడం. (ఆ విధంగా 1.1.2007 వేతన సవరణ తరువాత 1.1.2012లో తదుపరి వేతన సవరణ జరుగుతుంది. 2) మూలవేతనం పై ఇంక్రిమెంటు పర్సెంటేజ్ రూపంలో ఇప్పించటం. వీటికి అదనంగా 50% డి.ఎ.ని మూల వేతనంతో కలిపే అంశాన్ని సైతం పరిష్కరించటం జరిగింది.

## బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ అనుసరిస్తున్న వ్యూహం

సిపిఎస్‌టియు నిర్ధారించిన వ్యూహాలను అనుసరించి కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో అధికారుల కోసం నియమించబడిన రెండవ వేతన సవరణ కమిటీ రిపోర్టు అమలయ్యేదాకా వేచి చూడాలన్న వ్యూహాన్ని బిఎస్ఎన్ఎల్ ఇయు అమలుపరిచింది. ఈ విధంగా మే 2008లో ఇచ్చిన నివేదిక ప్రకారం ఛైర్మెన్ యొక్క జీతం రూ. 27,500 నుండి రూ. 1,00,000కు పెంచటం జరిగింది. ఇదే విధమైన వేతన వృద్ధిని డిమాండ్ చేస్తూ గ్రూపు-డి వేతనం రూ. 4000 నుండి రూ. 14,000కు పెరగాలనీ, ఇతర స్కేలుు విషయంలో కూడా ఇదే రకమైన వృద్ధి ఉండాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 2008న మేనేజ్‌మెంటుకు మెమొరాండం సమర్పించడం జరిగింది. వేతనం, అలవెన్సులు, పెర్కుు, పదవీ విరమణ అనంతరం వచ్చే బెనిఫిట్స్ పై కూడా ఈ మెమొరాండంలో డిమాండ్స్ పొందుపర్చడం జరిగింది. అధికారుల వేతన సవరణ కమిటీ నివేదికలో కొన్ని మార్పులు చేస్తూ నవంబరు 2008లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ వుత్తర్వులను అనుసరించి 1.1.2007 నుండి అమలయ్యేలా కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలోని అధికారుల వేతనాలను సవరిస్తూ 26.11.2008న డిపిఇ ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వులలో ప్రభుత్వరంగ సంస్థల 2007-08 సాంవత్సరిక ఖర్చులో వేతన సవరణ ఖర్చు పన్ను కట్టకముందు వున్న లాభంలో 20% మించరాదని ప్రభుత్వం నిర్దేశించింది. ఒకవేళ ఈ ఖర్చు పన్ను కట్టక ముందు వున్న లాభంలో 20% మించి వున్న పక్షంలో వేతన సవరణ ఉత్తర్వులు విడతలవారీగా అమలుచేయాలని ప్రభుత్వం పేర్కొంది. ప్రతి ప్రభుత్వరంగ సంస్థ తమతమ మంత్రిత్వశాఖలకు వీటికి సంబంధించిన వివరాలు సమర్పించి అనుమతి తీసుకోవలసి వుంటుంది. ఈ విధంగా సంబంధిత మంత్రిత్వశాఖ పరిశీలన అనంతరం అధికారుల వేతనాలు 1.1.2007 నుండి సవరించబడతాయి. ఇతర అలవెన్సుల సవరణ ఆయా మంత్రిత్వశాఖల అనుమతి పొందిన తేదీ నుండి వుంటుంది.

## బిఎస్ఎన్ఎల్ అధికారుల వేతన సవరణ

పైన పేర్కొన్న అంశాల ఆధారంగా బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు 2007-2008 సంవత్సరపు పన్ను కట్టడానికి ముందు లాభంలో అధికారుల వేతన సవరణ వల్ల జరిగే అదనపు ఖర్చు 20%నికి మించదని పేర్కొంటూ డిఓటికి ప్రతిపాదనలు పంపగా, పూర్తి ప్రతిపాదనల్ని డిఓటి ఆమోదించింది. డిఓటి 27.2.2009న ఈ ప్రతిపాదనల్ని ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఆమోదాన్ని అనుసరిస్తూ 5.3.2009న బిఎస్ఎన్ఎల్‌లోని అధికారుల వేతనాలను సవరిస్తూ బిఎస్ఎన్ఎల్ వుత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వులలోని ముఖ్యమైన అంశాలు ఈ విధంగా వున్నాయి.

1) సిఎమ్‌డి వేతన స్కేలు 27750-750-31500 నుండి 80000-1,25,000గా పెంచబడింది.
2) తాత్కాలికంగా జెటిఓలు మరియు ఎస్‌డిఇల వేతన స్కేలుు 16400-40,500 మరియు 20,600-46,500గా నిర్ణయించారు. ఈ వేతన స్కేళ్ళను తరువాత సవరిస్తారు.
3) 1.1.2007 నుండి సవరించబడే వేతన స్కేళ్ళలో పే ఫిక్సేషను 1.1.2007 నాటి మూలవేతనానికి 68.8% డి.ఎ. కలిపి అదనంగా 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్ కలిపి తదుపరి 10కి సవరించడం ద్వారా మూలవేతనం నిర్ణయిస్తారు.
4) మూలవేతనంపై ఇంక్రిమెంటు రేటు క్యుములేటివ్ పద్ధతిలో 3%గా వుంటుంది.
5) సవరించబడిన వేతన స్కేళ్ళు 1.1.2007 నుండి అమలులోనికి వస్తాయి.
6) 50 లక్షల జనాభాకు మించిన నగరాలకు 30% - ఐదు లక్షల నుండి 50 లక్షల జనాభా కలిగిన నగరాలకు 20%- 5 లక్షల కంటే తక్కువ జనాభా కలిగిన పట్టణాలకు 10% ఇంటిఅద్దె అలవెన్సు సవరించబడిన వేతనాలపై 27.2.2009 ఉండి అమలయ్యేలా ఇస్తారు.
7) ఇతర అన్ని అలవెన్సులు మరియు పెర్కుు తదుపరి వుత్తర్వులు వెలువడేవరకు మార్చబడవు.
8) వేతన సవరణ వల్ల చెల్లించాల్సిన బకాయిలలో 2008- 09లో 40% మిగతా మొత్తం 2009-10లో ఇస్తారు.
9) వేతన ఒప్పందపు కాలపరిమితి పేర్కొనబడలేదు. అయితే ఉద్యోగుల వేతన సవరణ ఐదు సంవత్సరాల కాలపరిమితితో వున్న పక్షంలో అదేవిధంగా అధికారులకు అమలు జరుగుతుంది.

## సి & డి ఉద్యోగుల వేతన చర్చల ప్రారంభం

అధికారుల వేతన సవరణ మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ పూర్తయిన కారణంగా, సిపిఎన్ టియు నిర్ణయం ప్రకారం ఉద్యోగుల వేతన సవరణలు పూర్తి స్థాయిలో కొనసాగవలసిన అవసరం వుంది. అధికారుల, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణలో లభించిన పెరుగుదలను ఆధారం చేసుకొని మరింత మెరుగైన వేతన ఒప్పందం కోసం చర్చలు సాగించే అవకాశం ఏర్పడింది. కాబట్టే వేతన ఒప్పందం కుదిరే వరకూ నిరంతర వేతన చర్చలు జరిగేలా మేనేజ్‌మెంటు అంగీకరిం చేలా ఒత్తిడి చేసి విజయం సాధించాం. తదుపరి వేతన చర్చలు 30.3.2009 మధ్యాహ్నం 2.30 ని॥లకు ప్రారంభమయ్యాయి. ఇవి ఒప్పందం కుదిరేదాకా నిరంతరం కొనసాగుతాయి. ఈలోగా మేనేజ్‌మెంటు మరియు యూనియన్ ప్రతినిధులతో ఏర్పాటుచేసిన సబ్ కమిటీ ఢిల్లీలోని వివిధ ప్రభుత్వరంగ సంస్థలలో వేతన స్కేలుు, అలవెన్సులు, పెర్క్సు మరియు పెన్షనరీ బెనిఫిట్సు ఎలా వున్నాయో పరిశీలించడానికి సెయిల్, గెయిల్, మరియు ఎన్‌టిపిసిలకు వెళ్ళి పరిశీలించింది. ఇటీవల వేతన ఒప్పందం జరిగిన కోల్ ఇండియా లిమిటెడ్‌లోని వేతన ఒప్పందాన్ని సైతం సబ్ కమిటీ పరిశీలించింది. ఈ పరిశీలనాంశాల ఆధారంగా ఈ సబ్ కమిటీ వేతన సవరణ కమిటీకి తన నివేదికను సమర్పించింది. వేతన సవరణ చర్చలలో ఈ పరిశీలనాంశాలను ఉపయోగించుకుంటారు.

సబ్ కమిటీ పరిశీలించిన సెయిల్, గెయిల్ మరియు ఎన్‌టిపిసిలలో ఉద్యోగుల వేతన సవరణ ఒప్పందాలు ఇంకా ఖరారు కాలేదు. సెయిల్‌లో వేతన సవరణ చర్చలు ఇటీవలనే ప్రారంభం కాగా, గెయిల్‌లో మేనేజ్‌మెంటు అడిగిన తర్వాత కూడా అధికారులు వేతన సవరణ పూర్తి కాని కారణంగా యూనియన్లు తమ డిమాండ్సు సైతం సమర్పించలేదు. దేశవ్యాప్తంగా 200 పైగా వున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో వేటిలోనూ ఇంకా వేతన ఒప్పందాలు జరుగలేదు. ఇటీవలే వేతన ఒప్పందం జరిగిన కోల్ ఇండియా లిమిటెడ్‌లో వేతన సవరణ 1.7.2006 నుండి జరుగవలసి వుండగా వేతన ఒప్పందం ఐదు సంవత్సరాల కాల పరిమితికి 24.1.2009న జరిగింది.

పైన పేర్కొన్న అంశాలన్నింటినీ పరిశీలిస్తే బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ వేతన సవరణ అంశంలో సరైన మార్గంలోనే నడుస్తోందనీ, ఉద్యోగులకు మంచి వేతనాల పెరుగుదలకు కృషి చేస్తోందనీ ఋజువవుతోంది. రెగ్యులర్ ఉద్యోగులకు మంచి వేతన సవరణతోపాటు, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను కూడా బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేస్తోంది.

వేతన ఒప్పందం కుదరటానికి కనీసం రెండు నెలలు పట్టే అవకాశం వున్న దృష్ట్యా, ఆ తరువాత డిఓటి నుండి అంగీకారం రావటానికి మరో రెండు నెలలు పట్టే అవకాశం వున్న దృష్ట్యా, అలాగే అధికారులకు వేతన సవరణ మొత్తంలో 40% చెల్లిస్తున్న దృష్ట్యా, 1.1.2007 నుండి నెలకు కనీసం రూ. 3000 గానీ, లేక మూలవేతనంలో సగంకానీ (ఏది ఎక్కువైతే అది) ఇంటిరిమ్ రిలీఫ్‌గా చెల్లించాలని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేస్తోంది.

30.3.2009 నుండి ప్రారంభమైన నిరంతరం కొనసాగే వేతన చర్చల వివరాలు ఎప్పటికప్పుడు యూనియన్ వెబ్‌సైట్ ద్వారా తెలియజేయబడతాయి. అందరు జిల్లా/ బ్రాంచి కార్యదర్శులు, యూనియన్ వెబ్‌సైట్ ద్వారా విషయాలు తెలుసుకుంటూ సభ్యులందరికీ వేతన చర్చల సారాంశం తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.

## 8 ఏప్రిల్ 2009న మేనేజ్‌మెంట్‌తో జరిగిన వేతన చర్చల సారాంశం

2.4.2009 నాటి సమావేశంలోవేతన సవరణ 10 సం॥ల కాలపరిమితికి 30% ఫిట్‌మెంట్ బెనిఫిట్, 5 సం॥ల కాల పరిమితికి 10% ఫిట్‌మెంట్ బెనిఫిట్ అన్న ప్రతిపాదనను యూనియన్ పూర్తిగా తిరస్కరించింది.

యూనియన్ ఐదు సంవత్సరాల కాలపరిమితితో కూడిన వేతన సవరణకే కట్టుబడి వుందని స్పష్టం చేసింది.

ఫిట్‌మెంట్ ఎంత వుండాలి అన్న అంశంపై ఒక వివరణాత్మక మెమొరాండం యూనియన్ సమర్పించింది.

బిఎస్ఎన్ఎల్ ఛైర్మెన్ గరిష్ఠ మూల వేతనంలో పెరుగుదల 13.5% వున్న కారణంగా గ్రూప్-డి కనీస వేతనం రూ. 4000 కూడా అదేస్థాయిలో పెరగాలనీ, అప్పుడే ప్రస్తుతం అధికారులకు, ఉద్యోగులకు వున్న వేతన నిష్పత్తి 1:7.875గా అలాగే వుంటుందనీ యూనియన్ డిమాండ్ చేసింది. ఇటీవలనే కేంద్ర ప్రభుత్వం అధికారుల వేతనాలను మరోసారి సవరిస్తూ వారి పే ఫిట్‌మెంట్‌ను 1.1.2007 నాటి మూల వేతనానికి 78.2% డి.ఎ., దానిపై 30% ఫిట్‌మెంటు బెనిఫిట్ ఇస్తూ పే ఫిక్సేషన్ జరగాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే విధంగా ఉద్యోగుల వేతనాలు సైతం సవరించాలని యూనియన్ డిమాండ్ చేసింది.

మేనేజ్‌మెంట్ రెండు నెలల మూలవేతనం ఇంటీరిమ్ అడ్వాన్సుగా ఇవ్వాలన్న ప్రతిపాదనను యూనియన్ నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తూ కనీసం రూ. 50,000 నుండి రూ. 80,000 అడ్వాన్సుగా ఇవ్వాలని డిమాండ్ చేసింది.

మేనేజ్‌మెంట్ పై డిమాండ్లపై చర్చించుకున్న అనంతరం తదుపరి మీటింగు 15.4.2009న జరుగుతుంది.

# ఉద్యోగుల వేతన చర్చల ప్రారంభం - చర్చలు జరుగుతున్న తీరుపై వివరణ

## వేతన సవరణ చర్చల కమిటీ సభ్యులు

### మేనేజ్‌మెంట్ పక్షం

1) ఆర్.కె. బాత్రా, పిజిఎమ్ (ఐఆర్), 2) షకీల్ అహ్మద్, జిఎమ్ (ఎస్ఆర్), 3) పి.కె. మిశ్ర, డిజిఎమ్ (ఎస్టాబ్లిష్‌మెంట్), 4) ఎ.కె. గౌతమ్, డిజిఎమ్ (డిఇ), 5) సి.పి.ఎన్. వర్మ, ఎజిఎమ్ (రిక్రూట్‌మెంట్), 6) కె.వి.ఆర్.ఎన్.కె. వాసుదేవ రావు, ఎజిఎమ్ (ఇఎఫ్1), 7) యు.వి. శంకరన్, ఎజిఎమ్ (ఇఎఫ్2), 8) ఎల్.ఎమ్. ఖండపాల్ (ఎస్ఆర్3).

### సిబ్బంది పక్షం

1) వి.ఎ.ఎన్. నంబూదిరి, జనరల్ సెక్రటరీ, 2) పి. అభిమన్యు, 3) పి. అశోకబాబు, 4) కె.ఆర్. యాదవ్, 5) జి.ఎమ్. మట్‌పతి, 6) హరిసింగ్, 7) సురేష్‌కుమార్, 8) వి. సుబ్బురామన్, 9) బి.ఆర్. జకాటియా, 10). వికాస్‌కుమార్ గుప్తా.

## *30.3.2009 నాటి వేతన చర్చల సారాంశం*

1) వేతన కమిటీ తన నివేదికను, రికమెండేషన్లను తొందరగా సమర్పించటానికి వీలుగా వేతన కమిటీ సమావేశాలు తరచుగా జరగాలనీ వీలైతే వారానికి మూడు సార్లు ఉండాలనీ, సమావేశంలో నిర్ణయించారు.

2) ఎన్‌టిపిసి, ఆయిల్, బిహెచ్ఇఎల్ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలలో జరుగుతున్న వేతన సవరణలను పరిశీలించి సబ్ కమిటీలు సమర్పించిన నివేదికలపై చర్చించారు.

3) లాభాలలో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలతో పాటు వివిధ రకాలైన, ఇతర ప్రభుత్వరంగ సంస్థల వివరాలను పరిశీలించాలని నిర్ణయించారు.

4) వేతన ఒప్పందం గుర్తింపు పొందిన యూనియన్‌తోనే ఉంటుందని మేనేజ్‌మెంటు తేల్చి చెప్పింది.

5) వేతన చర్చలు మరికొంతకాలం కొనసాగి, వాటిపైన డిఓటి ఆమోదానికి మరికొంత వ్యవధి పట్టే అవకాశం ఉన్న దృష్ట్యా ఇంటిరిమ్ రిలీఫ్ గానీ అడ్వాన్సుగానీ చెల్లించాలన్న యూనియన్ డిమాండ్‌ను మేనేజ్‌మెంటు సూత్రప్రాయంగా అంగీకరించింది.

6) వేతన సవరణ కాలపరిమితి ప్రస్తుతం వున్న విధంగానే పది సంవత్సరాలు ఉండాలని మేనేజ్‌మెంట్ పేర్కొంది. అయితే డి.పి.ఇ. గైడ్‌లైన్స్ ప్రకారం వేతన సవరణ కాల పరిమితి ఐదు సంవత్సరాలుగా ఉండాలని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ సెక్రటరీ కా॥ నంబూదిరి డిమాండ్ చేశారు. కోల్ ఇండియా లిమిటెడ్‌లోనూ, కొన్ని ఇతర ప్రభుత్వరంగ సంస్థలలోనూ వేతన సవరణ కాలపరిమితి ఐదు సంవత్సరాలుగానే వుంటున్న కారణంగా ఈ అంశాన్ని పరిశీలించటానికి మేనేజ్‌మెంట్ అంగీకరించింది.

అయితే డిపిఇ ఉత్తర్వుల ప్రకారం సంస్థ యొక్క ఆదాయవనరులు, సగటున ఉద్యోగికి ఉన్న ఉత్పత్తి, ఆదాయం మరియు ఇతర విలువలు కూడా పరిగణనలోనికి తీసుకొని తగిన మార్గదర్శకాలను తయారుచేయాలనీ మేనేజ్‌మెంట్ పేర్కొంది. దీనిపై యూనియన్ తన అభ్యంతరాలను తెలియజేసింది.

## *1.4.2009 నాటి వేతన చర్చల సారాంశం*

అధికారులకు ఇంటి అద్దె అలవెన్సు ఇదివరకే పెంచిన దృష్ట్యా అదే తేదీ నుంచి ఉద్యోగులకు కూడా ఇంటి అద్దె అలవెన్సులు పెంచాలని యూనియన్ డిమాండ్ చేసింది. ఈ ఇంటిఅద్దె అలవెన్సులు నవంబరు 2008 నుండి సవరించాలని యూనియన్ కోరింది. బిఎస్ఎన్ఎల్‌లో ఉద్యోగుల కనీసవేతనం 4000గా, గరిష్ట వేతనం సిఎమ్‌డికి రూ. 31,500గా వుంది. ఈ రెండింటి మధ్య వేతన వ్యత్యాసం 1:7.875గా వుంది. కనుక ఇదే విధమైన వేతన వ్యత్యాసం ఇప్పటి వేతన సవరణలో వుండాలంటే, సిఎమ్‌డికి సవరించబడిన మూల వేతనం రూ. 1,25,000తో పోలిస్తే గ్రూప్-డిలో రూ. 4000 బదులు రూ. 15873 ఇవ్వాలనీ వివరించారు.

అధికారులతో సమానమైన వేతన సవరణ చేయడానికి మేనేజ్‌మెంట్‌కి ఎలాంటి అభ్యంతరం లేదనీ, అయితే వేతన సవరణ కాలపరిమితి 5 సంవత్సరాలు వుండాలంటే మేనేజ్‌మెంట్ డిపిఇ ఉత్తర్వుల ప్రకారం సంబంధిత మంత్రిత్వశాఖ అంగీకారం కావాలి కనుక మంత్రిత్వశాఖ అనుమతి వచ్చిన తర్వాత చర్చలు జరుపుతామనీ మేనేజ్‌మెంట్ పేర్కొంది.

యూనియన్ దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఇలా ఒక్కో అంశంపై మంత్రిత్వశాఖ అనుమతి కోసం పంపవలసిన అవసరం లేదనీ మొత్తం వేతన సవరణ చర్చల సారాంశాన్ని అంగీకారానికి పంపవచ్చునీ పేర్కొంది. గుర్తింపు పొందిన యూనియన్ ఆరునెలల క్రితమే 5 సంవత్సరాల కాలపరిమితితో వేతన సవరణ వుండాలని డిమాండ్ చేసిన దృష్ట్యా అప్పుడే మంత్రిత్వశాఖ అనుమతికై పంపి వుంటే ఈపాటికి అనుమతి వచ్చేదని తెలిపింది.

ఇంటిరిమ్ రిలీఫ్ ఇచ్చే అంశంపై వేతన కమిటీలోని ఆర్థికశాఖ సభ్యులతో చర్చించి తగిన నిర్ణయం ప్రకటిస్తామని మేనేజ్‌మెంట్ తెలిపింది.

## *2.4.2009న జరిగిన వేతన చర్చల సారాంశం*

1.4.2009న జరిగిన వేతన చర్చలలో తదుపరి చర్చలు

8.4.2009 నాడు వుంటాయని నిర్ణయం తీసుకున్నా మేనేజ్‌మెంట్ 2.4.2009న అత్యవసర వేతన సవరణ కమిటీ మీటింగు నిర్వహించింది.

ఈ సమావేశంలో మేనేజ్‌మెంట్ వేతన సవరణ కాల పరిమితి 10 సంవత్సరాలు అయిన పక్షంలో ఫిట్‌మెంటు బెనిఫిట్ అధికారులతో సమానంగా 30% ఇస్తామనీ, ఒకవేళ అధికారులకు వేతన సవరణ 10 సంవత్సరాల కంటే తక్కువ కాలానికి జరిగినట్లయితే ఉద్యోగులకు కూడా అంతే కాల పరిమితికి వేతన సవరణ జరుపుతామని వ్రాతపూర్వక హామీ ఇస్తామనీ పేర్కొంది.

ఒకవేళ యూనియన్ ఐదు సంవత్సరాల కాలపరి మితితో వేతన సవరణ కోరితే ఫిట్‌మెంటు బెనిఫిట్ 10% మాత్రమే ఇస్తామనీ మేనేజ్‌మెంట్ పేర్కొంది.

ఫిట్‌మెంట్ బెనిఫిట్‌పై ఒక అంగీకారం కుదిరిన తర్వాత తదనుగుణంగా ఇంటిరిమ్ రిలీఫ్ ఇచ్చే అంశంపై నిర్ణయం వుంటుందని కూడా మేనేజ్‌మెంట్ పేర్కొంది.

యూనియన్ పై ప్రతిపాదనలకు తన తీవ్ర అభ్యంతరం తెలియజేస్తూ 30% ఫిట్‌మెంటు, ఐదు సంవత్సరాల కాలపరి మితితోనే ఇవ్వాలనీ వాదించింది. ఒక అంగీకారానికి రాని కారణంగా తదుపరి వేతన చర్చలు 8.4.2009నాటి మధ్యాహ్నా నికి వాయిదాపడ్డాయి.

## *దొంగే... దొంగ... దొంగ అని అరిచినట్లు...*

వరుసగా మూడుసార్లు ఓటమిని చవిచూసి, కార్యకర్త లను కాపాడుకునే కార్యక్రమంలో భాగంగా 40 ఏళ్ళ నుండి ఉద్యోగులను మోసం చేస్తున్న యూనియన్లు వేతన సవరణ చర్చలు ఆలస్యమవుతున్నాయని ఉద్యోగులను రెచ్చగొడు తున్నాయి. వారు ప్రధానంగా లేవనెత్తుతున్న అంశాలు ఇలా వున్నాయి.

1) కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఒకేసారి అరియర్సు తీసుకున్నారు. మనకు ఎందుకు ఇంకా వేతన సవరణ రాలేదు?
2) బిఎస్ఎన్ఎల్‌లోని అధికారులు 40% అరియర్స్ తీసు కున్నారు. మరి అదే సంస్థలో వున్న మనకు ఎందుకు అరియర్సు రావు?
3) ఈ సమయంలో ఐఆర్/అడ్వాన్స్ డిమాండ్ చేసి వేతన సవరణని 2010 ఎన్నికల కోసం బిఎస్ఎన్ఎల్ఇయు మరో రెండేళ్ళు ఆలస్యం చేసే ప్రయత్నం చేస్తున్నాయి?

ఈ ఆరోపణలు విన్న ఉద్యోగులు అసంతృప్తికి లోను అవుతున్న మాట వాస్తవం. అయితే ఎన్ఎఫ్‌టిఇ/ఎఫ్ఎన్‌టిఓ యూనియన్ నాయకులు కొన్ని అంశాలను దాచిపెడు తున్నారు. ఈ అంశాలను మరొక్కసారి గుర్తు చేసుకుందాం.

1) కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతన సవరణ 1.1.2006 నుండి జరుగవలసి ఉండగా వీరి ఉత్తర్వులు 2.9.2008 నాడు వెలువడ్డాయి. అంటే దాదాపు 33 నెలల కాలం పట్టింది. పైగా కేంద్ర ప్రభుత్వం నియ మించిన ఆరవ వేతన సంఘం అధికారులకూ, ఉద్యో గులకూ ఇరువురికీ వర్తిస్తుంది.
2) బిఎస్ఎన్ఎల్‌లోని అధికారుల వేతన స్కేళ్ళు 5 మార్చి 2009 ఉత్తర్వుల ప్రకారం సవరించబడ్డాయి. ప్రభుత్వ రంగ సంస్థలలో అధికారుల వేతనాలు వాటి సవరణ కోసం నియమించబడ్డ జస్టిస్ జగన్నాథరావు వేతన కమిటీ సిఫార్సుల ఆధారంగా అమలులోకి వస్తాయి. దీనికోసం నియమించబడిన రావూస్ కమిటీ నివేదిక ఆధారంగా అధికారుల వేతన స్కేళ్ళను సవరిస్తూ కేంద్రం ఆదేశాలు జారీచేసింది. అయితే అలవెన్సులు, పెన్షను లాంటి ఇతర అంశాలు ఆయా ప్రభుత్వరంగ సంస్థలే చర్చల ద్వారా మంత్రిత్వశాఖ అనుమతితో చేసుకోమని పేర్కొంది.

కానీ సవరించిన వేతన స్కేళ్ళలో బిఎస్ఎన్ఎల్‌లోని జెఓటిలు, ఎస్‌డిఓల స్కేళ్ళు లేని కారణంగా వాటిపై కూడా బిఎస్ఎన్ఎల్‌లోని అధికారుల సంఘాలు చర్చించాల్సి వుండేది. అయితే బిఎస్ఎన్ఎల్‌లోని అధికారుల సంఘాలు మిగిలిన అంశాలపై చర్చలు తరువాత జరుపవచ్చనీ, ముందుగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన స్కేళ్ళను తమకు వర్తింపజేసి 40% అరియర్సుని చెల్లించాలనీ డిమాండ్ చేసి సాధించుకున్నాయి. ఈ ఉత్తర్వులలో వేతన సవరణ కాల పరిమితి కూడా లేదు.

వేతన చర్చలు జరిగే క్రమంలో ఫిట్‌మెంట్, కాల పరిమితి, వేతన స్కేళ్ళు, ఇంక్రిమెంటు రేటు, వివిధ అలవెన్సులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సవరించబడిన పెన్షను విధానాలు, మనకు వర్తింపు నిర్ణయించాల్సి వుంది. ఈ అంశాలన్నింటిపైనా చర్చలు కొనసాగి ఒక అంగీకారానికి రావాల్సి వుంది. మనం ప్రభుత్వరంగంలోకి మారిన తర్వాత మొట్టమొదటిసారిగా సమగ్రమైన వేతన చర్చలు జరుగు తున్నాయి. కనుక వేతన సవరణ ఆలస్యం అయిందన్న ఎన్ఎఫ్‌టిఇ/ఎఫ్ఎన్‌టిఓ వాదనలో నిజం లేదని తేలుతోంది.

పై అంశాలన్నింటిపై చర్చలు పూర్తయి ఆమోదం పొందటానికి ఆరు లేక ఏడు నెలలు పట్టే అవకాశం వున్న దృష్ట్యా ఐఆర్/అడ్వాన్స్ డిమాండ్ చేస్తున్నాం.

## నూతన ప్రమోషన్ పాలసీ

బిఎస్ఎన్ఎల్ఇయు సాధించిన నూతన ప్రమోషన్ పాలసీ మేనేజ్‌మెంట్ ఆమోదం పొందింది. ఇప్పుడు ఇది 16.4.2009న జరుగబోయే బోర్డు మీటింగులో ఆమోదం పొందిన తర్వాత డిఓటి ఆమోదం కోసం వెళుతుంది. ఆ తర్వాత ఉత్తర్వులు వెలువడతాయి.

# జోహార్ కా॥ ఇ. బాలానందన్

ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకులు, భారత కార్మికోద్యమ అగ్రనాయకులు, సిఐటియు మాజీ అధ్యక్షులు అయిన కా॥ ఇ. బాలానందన్ 19.1.2009న కొచ్చిలో మరణించారు. ఆయన వయస్సు 84 సం॥లు. కా॥ బాలానందన్ నిరుపేద కార్మిక కుటుంబంలో జన్మించారు. చిన్న వయసులోనే అనేక పనులు చేయాల్సి వచ్చింది. కల్లు దుకాణం కార్మికునిగా, పెయింటర్‌గా, ఎలక్ట్రీషియన్‌గా అనేక పనులు చేశారు. కార్మిక సంఘాలను నిర్మించారు. అందుకుగాను అనేకసార్లు ఉద్యోగం నుండి డిస్మిస్ అయ్యారు. కేరళలో పున్నప్ర-వాయిలార్ పోరాటంలో ముఖ్యపాత్ర నిర్వహించారు. కా॥ బాలానందన్ సిఐటియు వ్యవస్థాపక నాయకులలో ఒకరు. 1990 నుండి 2002 వరకు సిఐటియు అధ్యక్షులుగా పనిచేశారు. కార్మికవర్గ ఐక్యపోరాటాలకు మార్గదర్శిగా వున్నారు. కేరళ శాసనసభ సభ్యునిగా, లోక్‌సభ సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయ్యారు. చట్టసభలలో కార్మికుల, ప్రజల ప్రయోజనాలు కాపాడేందుకు కృషి చేశారు. 1943లో కమ్యూనిస్టు పార్టీ సభ్యులయ్యారు. 1972 నుండి సిపిఎంపార్టీ కేంద్ర కమిటీ సభ్యులుగా వున్నారు. 1978 నుండి అనారోగ్యం కారణంగా 2005లో తప్పుకునే వరకూ ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులుగా పనిచేశారు. తంతి తపాలా కార్మికో ద్యమానికి, ప్రత్యేకించి బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్‌కు కా॥ బాలానందన్ అమూల్యమైన సహాయ సహకారాలను అందించారు. 2001 మార్చి 21, 22 తేదీలలో విశాఖ పట్నంలో బిఎస్ఎన్ఎల్ఇయు ఏర్పాటుకు జరిగిన మహాసభ సందర్భంగా ఆ రెండు రోజులూ మనతోనే వుండి మనల్ని ఉత్తేజపరిచి, తగు మార్గదర్శకత్వాన్ని అందించారు.

కా॥ ఇ. బాలానందన్‌కు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ హృదయపూర్వక శ్రద్ధాంజలి సమర్పిస్తున్నది.

## యూనియన్ సభ్యత్వ క్యాంపెయిన్

4వ వెరిఫికేషన్లో మనం ఘన విజయం సాధించాం. వరుసగా మూడోసారి గెలిచాం. మన యూనియన్ సభ్య త్వాన్ని భారీస్థాయిలో పెంచుకునేందుకు ఇదే మంచి సమ యం. కాబట్టి కొత్త సభ్యులను (ఇతర యూనియన్లలో వున్నవారిని, ఏ యూనియన్లోనూ లేనివారిని) పెద్ద ఎత్తున మన యూనియన్లో చేర్పించేందుకు ఉద్యమించండి. మెంబర్‌షిప్ ఫారంను, యూనియన్ చందా రికవరీ ఫారంను కొత్తగా సభ్యులయ్యే వారితో భర్తీ చేయించి సిద్ధంగా వుంచండి. యూనియన్ చందా రికవరీ ఫారంలు ఇచ్చేందుకు గడువు పొడిగించేందుకు మన యూనియన్ సెంట్రల్ హెడ్ క్వార్టర్స్ ప్రయత్నిస్తున్నది. ఒకవేళ గడువు పొడిగించకపోయినా వాటిని జులై 2009లో మేనేజ్‌మెంటుకి సమర్పించవచ్చు, జనవరి నుండి జూన్ 2009 వరకు 6 నెలలకు రూ. 90 చందా నగదుగా వసూలు చేయవచ్చు. కాబట్టి యూనియన్ సభ్యత్వ క్యాంపెయిన్‌ను అన్ని జిల్లాలలో పెద్ద ఎత్తున నిర్వహించండి.

## ఎస్సీ/ఎస్టీ ఉద్యోగులకు రిలాక్స్ చేయబడిన మార్కులతో టిటిఎ ఫలితాల రివ్యూ

ఎస్సీ/ఎస్టీకి చెందిన ఉద్యోగులకు ఇటీవల నిర్వహించబడిన టిటిఎ సప్లిమెంటరీ పరీక్షలలో రిలాక్సు చేయబడిన మార్కులతో ఫలితాలు ప్రకటించాలని సర్కిల్ యూనియన్ చేసిన కృషి ఫలితంగా త్వరలోనే ఎస్సీ/ఎస్టీ ఉద్యోగులలో కొద్దిమంది టిటిఎ పరీక్ష పాసయ్యేవిధంగా త్వరలో ఫలితాలు ప్రకటిస్తారు.


*With Best Compliments From*

**M. ABHISEK I.T.S.**
Deputy General Manager
***Southern Telecom Projects***

*With Best Compliments From*

**N. TULASI DAS**
Divisional Engineer - Telecom
***Optical Fibre Cable Projects***
***Southern Telecom Projects***

## పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం 27.2.2009న భోజన విరామ సమయంలో ప్రదర్శనలు

బహుకాలంగా పెండింగ్‌లో వున్న క్రింది సమస్యల సత్వర పరిష్కారం కోసం యునైటెడ్ ఫోరం పిలుపు మేరకు దేశవ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు 27.2.2009న భోజన విరామ సమయంలో ధర్నాలు విజయవంతంగా నిర్వహించారు. క్రింది సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

1. ఉద్యోగుల సత్వర వేతన సవరణ.
2. 1.1.2009 నుండి రావాల్సిన 6.2% డిఎ విడుదల.
3. రిటైరైన బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు 50% ఐడిఎ మెర్జరు.
4. ప్రమోషన్ పాలసీ అగ్రిమెంటు సత్వర అమలు.
5. పే అనామలీ అమలు.

## డి.ఓ.టి. సెక్రటరీతో మీటింగు

బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ సెక్రటరీ కా॥ వి.ఎ.ఎన్. నంబూదిరి 24.2.2009న డి.ఓ.టి. సెక్రటరీ శ్రీ సిద్ధార్థ బెహురాను కలిసి న్యూఢిల్లీలో 5-6 మార్చి 2009న జరుగబోయే కేంద్ర కార్యవర్గ సమావేశాలలో పాల్గొన వలసిందిగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా వేతన సవరణ, ఇంటిరిమ్ రిలీఫ్, బిఎస్ఎన్ఎల్‌లో రిటైరైన ఉద్యోగులకు 50% డి.ఎ. విలీనం లాంటి అంశాలను కా॥ వి.ఎ.ఎన్. నంబూదిరి సెక్రటరీ డిఓటి తో చర్చించారు. ఆయన ఈ అంశాలపై సానుకూలంగా స్పందిస్తూ, ఆర్థికపరమైన అంశాలపై మెంబరు (ఫైనాన్సు)లో కూడా చర్చించమని సలహా ఇచ్చారు.

## మెంబరు (ఫైనాన్సు) డిఓటితో మీటింగు

కా॥ వి.ఎ.ఎన్. నంబూదిరి, జనరల్ సెక్రటరీ బిఎస్ఎన్ఎల్ఇయు, కా॥ కె.ఆర్. యాదవ్ వైస్ ప్రెసిడెంట్, బిఎస్ఎన్ఎల్ఇయు, మిహిర్‌దాస్ గుప్తా, ఎజిఎస్, ఆర్.ఎస్.చౌహాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, జైల్‌సింగ్, సర్కిల్ సెక్రటరీ, కార్పొరేట్ ఆఫీస్‌తో కలిసి మెంబర్ ఫైనాన్స్ డిఓటి శ్రీ ఆర్. అశోక్‌ను కలిసి ఈ క్రింది అంశాలు చర్చించారు.

***1) వేతన చర్చలు మరియు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు ఇంటిరిమ్ రిలీఫ్***

కా॥ నంబూదిరి వేతన చర్చల కోసం మేనేజ్‌మెంటు అభ్యర్థనపై డిఓటి ఆమోదం పై జరుగుతున్న సుదీర్ఘ జాప్యాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. బిఎస్ఎన్ఎల్ మినీ రత్న హోదా కల్గి వున్న కారణంగా ఈ విధమైన అంశాలపై స్వతంత్ర్యంగానే నిర్ణయం తీసుకునే అధికారం వుందని మెంబర్ ఫైనాన్స్ డిఓటి పేర్కొన్నారు.

***2) బిఎస్ఎన్ఎల్‌లో రిటైరైన ఉద్యోగులకు 50% ఐడిఎ మెర్జరు***

బిఎస్ఎన్ఎల్‌లో రిటైరైన ఉద్యోగులకు 50% ఐడిఎ మెర్జరు అంశంపై వెంటనే ఉత్తర్వులు ఇవ్వవలసిన ఆవశ్యకతను యూనియన్ వివరించింది. మెంబరు ఫైనాన్సు ఈ అంశంలో తుది నిర్ణయం త్వరలోనే వెలువడే అవకాశం వుందనీ, తను స్వయంగా ఈ పనిలోనే వున్నాననీ పేర్కొన్నారు.

***3) పెన్షను మరియు రిటైర్‌మెంటు బెనిఫిట్లు సకాలంలో చెల్లించాలి***

కొన్ని సర్కిళ్ళలో రిటైర్‌మెంటు బెనిఫిట్లు మరియు పెన్షను శాంక్షను చేయడంలో విపరీతమైన జాప్యం జరుగుతున్న విషయాన్ని యూనియను మెంబరు ఫైనాన్సు దృష్టికి తీసుకుని వెళ్ళింది. రిటైర్‌మెంటు బెనిఫిట్లు, పెన్షను ఉద్యోగి రిటైరవుతున్న చివరిరోజునే చెల్లించేలాగు చూడాలని యూనియన్ డిమాండు చేసింది. జాప్యం ఏఏ సర్కిల్స్‌లో జరుగుతోందో తన దృష్టికి తీసుకురావాలనీ, ఆయా కేసులు పరిష్కరిస్తాననీ మెంబరు ఫైనాన్సు హామీ ఇచ్చారు. తన ఇన్‌స్పెక్షన్లలో భాగంలో ఆయా సర్కిళ్ళ యూనియన్లు తనను కలవచ్చుననీ ఆయన పేర్కొన్నారు.

## నిరంతర పోరాటాల కోసం సిద్ధంకండి

### ఢిల్లీలో జరిగిన కేంద్ర కార్యవర్గ సమావేశం పిలుపు

నాల్గవ యూనియన్ వెరిఫికేషన్‌లో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ హ్యాట్రిక్ విజయం సాధించిన తర్వాత ఢిల్లీలో 5-6 మార్చి 2009న మొదటి కేంద్ర కార్యవర్గ సమావేశాలు జరిగాయి. ఈ కార్యవర్గ సమావేశాలలో ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతర పోరాటాలకు సిద్ధం కావాలనీ, యూనియన్‌ను బలోపేతం చేయడానికి సైతం పాటుపడాలనీ పిలుపునిచ్చింది.

ఈ కేంద్ర కార్యవర్గ సమావేశాలలో 'సర్వీసులలో సమర్థత' అనే అంశంపై జరిగిన సెమినార్‌లో సిఎమ్‌డి, బిఎస్ఎన్ఎల్ శ్రీ కులదీప్ గోయల్, మరియు సిఐటియు జాతీయ అధ్యక్షులుగా ఎమ్‌కె. పాండే పాల్గొని ఉపన్యసించారు.

**ఈ కేంద్ర కార్యవర్గ సమావేశంలో ఈ క్రింది నిర్ణయాలు తీసుకున్నారు.**

1) బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఎన్ఎఫ్టిఇ బిఎస్ఎన్ఎల్ అలవెన్సుపై 28,000 పైగా ఓట్లతో

హ్యాట్రిక్ విజయం సాధించింది. అయితే మేనేజ్‌మెంట్ ఎన్ఎఫ్‌టిఇ బిఎస్ఎన్ఎల్‌కు అనుకూలంగా వ్యవహరిస్తూ బిఎస్ఎన్ఎల్ఇయుకు అనేక అడ్డంకులు సృష్టించింది. అధికారంలో వున్న వారిపై సహజంగా వుండే వ్యతిరేకతను అవకాశంగా తీసుకుంటూ, సమస్యల పరిష్కారంలో జరిగే సహజమైన ఆలస్యాన్ని సాకుగా చూపుతూ, ఎన్ఎఫ్‌టిఇ బిఎస్ఎన్ఎల్ అనేక ప్రయత్నాలు చేసింది. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ సంస్థ మనుగడ కోసం, ఉద్యోగుల కోసం చేసిన కృషిని ఉద్యోగులు గుర్తించి యునైటెడ్ ఫోరంను సమర్థించారు. ఈ కారణంగానే పోలైన నికర ఓట్లలో 53% ఓట్లను సాధించింది.

2) ఎఫ్ఎన్‌టిఓ, డబ్ల్యుఆర్‌యు యూనియన్లు యునైటెడ్ ఫోరంను వదలి వెళ్ళినా, యునైటెడ్ ఫోరంను కాపాడటంలోయూనియన్ కేంద్ర నాయకత్వం తీసుకున్న చర్యల్ని కేంద్ర కార్యవర్గం ప్రశంసించింది.

3) వేతన సవరణ, ప్రమోషన్ పాలసీ, అనామలీల సమస్య, రిటైర్డు ఉద్యోగులను 50% డిఎ మెర్జరు, కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల సత్వర పరిష్కారం కోసం యునైటెడ్ ఫోరంలోని ఇతర యూనియన్లను కూడా కలుపుకొని సత్వర పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలనీ కేంద్ర కార్యవర్గం నిర్ణయించింది.

4) జాయింట్ ఫోరం ఇచ్చిన సమ్మె పిలుపులో ఎఫ్‌డిఐ, స్పెక్ట్రమ్, సర్వీసుల మెరుగుదల లాంటి ఇతర అంశాలను సైతం చేర్చాలని సిడబ్ల్యుసి తీర్మానించింది.

5) యూనియన్ సభ్యత్వం పెంపుదల కోసం కృషి చేయాలనీ, ఇదే క్రమంలో బ్రాంచిస్థాయి నుండి కేంద్రస్థాయి వరకు యూనియన్ పని విధానాన్ని సమీక్షించుకోవాల్సిన అవసరం వుందనీ, దీనికోసం ట్రేడ్ యూనియన్ క్లాసులు నిర్వహించడం ద్వారా ఉద్యోగులు సామాజిక బాధ్యతను గుర్తెరిగేలా చేయాలనీ కార్యవర్గం తీర్మానించింది.

6) 22.3.2009 నాటి బిఎస్ఎన్ఎల్ఇయు దినాన్ని విభిన్నంగా నిర్వహించాలని తీర్మానించారు. ఇదివరకే నిర్ణయించినట్లుగా రక్తదాన శిబిరాలను నిర్వహించాలని నిర్ణయించారు.

7) సిహెచ్‌క్యు పత్రికలైన టెలి క్రుసేడర్ మరియు టెలి మెసేజ్‌ల మెరుగైన ప్రచురణల కోసం కా॥ వి.ఎ.ఎన్. నంబూదిరి, పి. అభిమన్యు, మిహిర్‌దాస్ గుప్తా, ఎస్.సి. భట్టాచార్య, మరియు కె.ఆర్. యాదవ్‌లతో కూడిన ఎడిటోరియల్ బోర్డును నియమించారు.

8) కొత్త సాంకేతిక మార్గాలైన వెబ్‌సైట్, ఇమెయిల్, ఎస్ఎమ్ఎస్ వగైరాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని నిర్ణయించారు.

9) యునైటెడ్ ఫోరంను బలోపేతం చేయడానికి అతి పెద్ద యూనియన్‌గా బిఎస్ఎన్ఎల్ఇయు మరింత సమన్వయంతో పనిచేయాలని తీర్మానించారు.

**ఈ క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.**

1. జెపిఓ (ఐడి)/స్పెక్ట్రమ్/మరియు డిజిన్వెస్ట్‌మెంటుపై
2. నాల్గవ యూనియన్ వెరిఫికేషన్‌పై
3. బిఎస్ఎన్ఎల్ మేనేజ్‌మెంటు సమస్యల పరిష్కారంపై చూపుతున్న అలసత్వాన్ని నిరసిస్తూ తీర్మానించారు.

## *బిఎస్ఎల్ఎల్‌లో గ్రూపు సి&డి ఉద్యోగుల వేతన చర్చలు ప్రారంభం*

శ్రీ ఆర్.కె. బాత్రా పిజిఎమ్ (ఐఆర్) నేతృత్వంలో 2009 మార్చి 3వ తేదీన ఉద్యోగుల వేతన సవరణ కోసం వేతన చర్చలు యూనియన్ మరియు మేనేజ్‌మెంటు కమిటీ సభ్యుల మధ్య ప్రారంభమయ్యాయి. ఈ చర్చల ఫలితంగా ఈ క్రింది అంశాలపై మూడు సబ్ కమిటీలను నియమించాలని, ఈ కమిటీలు 25.3.2009న రిపోర్టు ఇవ్వాలనీ, ఈ రిపోర్టును ఛైర్మెన్ పరిశీలన కోసం పంపాలనీ నిర్ణయించారు.

వేతన సవరణ కాల పరిమితి ఐదు సంవత్సరాల కాలానికే వుండాలనీ, అధికారులకు ఇచ్చిన విధంగానే వుద్యోగులకు సైతం ఇంటిఅద్దె అలవెన్సు సవరించాలనీ స్టాఫ్‌సైడ్ సభ్యులు చేసిన డిమాండ్లను సానుకూలంగా పరిశీలించడానికి ఛైర్మన్ అంగీకరించారు.

తదుపరి చర్చలు 31.3.2009న జరుగుతాయి. పై నిర్ణయం ఫలితంగా ఈ క్రింది అంశాలను పరిశీలించి, అవసరమైన ఎన్‌టిపిసి, ఆయిల్, బిహెచ్ఇఎల్, ఎమ్‌టిఎన్ఎల్ లాంటి ప్రభుత్వరంగ సంస్థల డిమాండ్లను సైతం పరిశీలించి 25.3.2009 లోపు తమ నివేదిక సమర్పించాయి.

## మెంబర్ (సర్వీసెస్), డిఓటితో బిఎస్ఎన్ఎల్ఇయు సమావేశం

బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ సెక్రటరీ కా॥ వి.ఎ.ఎన్. నంబూదిరి, 29.1.2009న డిఓటి మెంబర్ (సర్వీసెస్) శ్రీ కె. శ్రీధరతో సమావేశమై ఈ క్రింది విషయాలు చర్చించారు.

**1) బిఎస్ఎన్ఎల్‌లో రిటైరైన వారికి డి.ఎ. మెర్జర్** వెంటనే శాంక్షన్ చేయాలని కా॥ నంబూదిరి డిమాండ్ చేశారు. త్వరలో దీనిపై తగిన చర్య తీసుకుంటామని మెంబర్ (సర్వీసెస్) హామీ ఇచ్చారు.

**2) వేతన సవరణ చర్చలు:** నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల వేతన సవరణ చర్చలు ప్రారంభించేందుకు అవసరమైన అనుమతి డిఓటి నుండి తమకి ఇంకా రాలేదని బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు అంటున్నదని, కాబట్టి ఈ అనుమతిని వెంటనే ఇవ్వాలని కా॥ నంబూదిరి డిమాండ్ చేశారు. దీనిపై తగిన చర్య తీసుకుంటామని మెంబర్ (సర్వీసెస్) హామీ ఇచ్చారు.

# 18.2.2009న ఛలో పార్లమెంట్‌కు భారీ సంఖ్యలో పాల్గొన్న ట్రేడ్ యూనియన్లు మరియు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు

ట్రేడ్ యూనియన్ల స్పాన్సరింగ్ కమిటీ పిలుపు మేరకు 18.2.2009న పార్లమెంటు వద్ద భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పటేల్ చౌక్ నుండి పార్లమెంటు భవనం వరకు సాగిన ఈ ప్రదర్శనలో దేశ వ్యాప్తంగా అనేక వేలమంది పాల్గొన్నారు. రామ్‌లీలా మైదానం నుండి ప్రారంభమైన ఈ ప్రదర్శన మొదటి భాగం పార్లమెంటు వీధిని చేరినా ప్రదర్శన చివరి భాగం ఇంకా రామ్‌లీలా మైదానంలోనే వుండిపోయింది. ఈ ప్రదర్శనలో సిఐటియు, ఎఐటియుసి, ఎఐయుటియుసి, యుటియుసి, ఎఐసిసి టియు మరియు టియుసిసిలకు చెందిన జాతీయ నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కా॥ ఎమ్. పాండే ప్రదర్శనలో పాల్గొన్న కార్మిక, ఉద్యోగులకు 'ఛలో పార్లమెంటు' ప్రదర్శనలో భారీ సంఖ్యలో హాజరైనందుకు విప్లవాభినందనలు తెలియజేశారు. నయా ఉదారవాద ఆర్థిక విధానాల కారణంగా ప్రత్యేకించి ఫైనాన్షియల్ రంగంలో విచక్షణా రహితంగా అన్ని నిబంధనలూ ఎత్తివేసిన కారణంగా ఈ ద్రవ్య సంక్షోభం ఏర్పడిందని పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు భారత ప్రభుత్వం ఈ సంక్షోభం నుండి తగిన గుణపాఠాన్ని స్వీకరించేందుకు నిరాకరిస్తున్నది. సంక్షోభానికి కారణమైన విధానాలనే కొనసాగిస్తున్నది. ఈ మాంద్యం కారణంగా ఉద్యోగాలు కోల్పోతున్న కార్మికుల గురించి, వేతనాల కోత గురించీ పట్టించుకోవడం లేదు. ప్రపంచీకరణ విధానాల కారణంగా అపరిమిత లాభాలు సంపాదించి తెగ బలిసిన సంపన్నుల సంరక్షణకే భారత ప్రభుత్వం అనుకూలంగా వుందని పేర్కొన్నారు. ఈ విధానాల కారణంగా అనేక ఇబ్బందుల పాలైన కార్మికులు ఇప్పుడు తమ ఉద్యోగాలను కోల్పోతున్నారు. అయినప్పటికీ వారి ఉద్యోగాలను, వేతనాలను కాపాడేందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదని పేర్కొన్నారు. సదస్సులో పేర్కొన్న ఇతర వక్తలు సైతం ఇదే రకమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అనంతరం ట్రేడ్ యూనియన్ల స్పాన్సరింగ్ కమిటీ ప్రతినిధి బృందం ఆర్థికమంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీని కలిసి ఈ క్రింది అంశాలను డిమాండ్ చేస్తూ మెమొరాండం సమర్పించింది.

***డిమాండ్స్***

1) ఆర్థిక సంక్షోభం పేరుతో అమలుచేస్తున్న రిట్రెంచిమెంట్లు/లే ఆఫ్‌లు/వేతనాల కోతలను ఆపుచేయాలి.
2) సామాన్య ప్రజానీకానికి ఊరట కలిగించేందుకు ప్రాధాన్యత నివ్వాలి. స్వదేశీ లేదా విదేశీ పరిశ్రమకు ఇచ్చే ఏ కన్సెషన్ అయినా, ఉద్యోగభద్రతకు గ్యారంటీ ఇవ్వాలనే షరతుతో మొదలెట్టాలి.
3) ఫైనాన్షియల్ సెక్టర్‌లో రెగ్యులేషన్ల రద్దును ఆపాలి. ప్రభుత్వ బ్యాంకులు మరియు ఇన్సూరెన్సు కంపెనీలను పటిష్టం చేయాలి. నాన్-బ్యాంకింగ్ మరియు స్పెక్యులేషన్ కార్యక్రమాలకు స్వదేశీ/విదేశీ బ్యాంకులు పాల్పడకుండా నిషేధం విధించాలి.
4) పట్టణ మరియు గ్రామీణ కార్మికుల కనీస వేతనాలను పెంచాలి.
5) కార్మిక చట్టాలను సక్రమంగా అమలుచేయాలి.
6) ప్రజాపంపిణీ విధానాన్ని సార్వత్రీకరించి సబ్సిడీ ధరలను 25 నిత్యావసర సరుకులను అందించాలి.
7) పెన్షను ఫండ్ రెగ్యులేటరీ బిల్లును (అనగా పెన్షను ప్రైవేటీకరణ బిల్లును) రద్దుచేయాలి. ప్రావిడెంట్ ఫండ్ నిధులను ప్రైవేటు ఫండ్ మేనేజర్లకు అప్పగించే క్రమాన్ని ఆపుచేయాలి.
8) వ్యవసాయ రంగానికి, లఘు పరిశ్రమలకు రుణాలు ఇచ్చేందుకు ద్రవ్యసంస్థలు ప్రాధాన్యత నివ్వాలి. ఆ తర్వాత పరిశ్రమలకు రుణాలు ఇచ్చేందుకు ప్రాధాన్యత నివ్వాలి. అంతేగాని స్టాక్‌మార్కెట్ ఆపరేటర్లకు సహకరించకూడదు.
9) వ్యవసాయరంగంలో మరియు విద్యుత్తు, రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, జలమార్గాలు తదితరాల నిర్మాణంపై ప్రభుత్వ పెట్టుబడులు పెంచాలి.
10) పార్టిసిపేటరీ నోట్స్ స్టాక్ మార్కెట్లో ప్రవేశించడంపై నిషేధం విధించాలి. క్యాపిటల్ గెయిన్ టాక్స్ స్టాక్ మార్కెట్ వ్యాపారంలో వచ్చే లాభాలపై విధించే పన్ను స్వల్పకాలిక, దీర్ఘకాలిక లాభాలు రెండింటిపై పెంచాలి.
11) దిగుమతులపై సుంకాలు పెంచి స్వదేశీ పరిశ్రమలను కాపాడాలి. మాంద్యం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ధరలు పడిపోయినందున విదేశీ ఉత్పత్తులు భారతదేశ మార్కెట్లో పెద్ద ఎత్తున ప్రవేశించటాన్ని నివారించేందుకు ఇది అవసరం. అంతర్జాతీయ వాణిజ్య సంస్థ పరిధిలో జరిగే చర్చలలో దిగుమతు

లపై సుంకాలు తగ్గింపుకు భారతదేశం అంగీకరించకూడదు.

12) అసంఘటిత కార్మికుల సాంఘిక భద్రత చట్టాన్ని పార్లమెంటు స్టాండింగ్ కమిటీ చేసిన సిఫారసులకు అనుగుణంగా సవరించాలి.

13) గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సార్వత్రికం చేయాలి. శ్రామికశక్తి ఎక్కువ అవసరం వున్న రంగాలలో ఎక్కువ ఉద్యోగాలు సృష్టించాలి.

**జాయింటుఫోరం ఆధ్వర్యంలో ఐ.టి.ఎస్. ఆఫీసర్ల విలీనం అంశంపై తలపెట్టిన ఆందోళన వాయిదా**

జాయింటు ఫోరం ఆధ్వర్యంలో బిఎస్ఎన్ఎల్లో ఐ.టి.యస్. ఆఫీసర్ల విలీనం అంశం పై 17.3.2009న ఒకరోజు ధర్నా, 25.3.2009న ఒకరోజు సమ్మె కార్యక్రమాలను 16.3.2009న సిఎమ్డి, బిఎస్ఎన్ఎల్ ఇచ్చిన వ్రాతపూర్వక హామీ మేరకు వాయిదా వేశారు. ఈ సందర్భంగా సిఎమ్డి వివరిస్తూ గ్రూపు-ఎ ఆఫీసర్ల విలీనంలో ప్రధానమైన అడ్డంకి పెన్షను సంబంధించినది అనీ, పెన్షనులో 40%కు బిఎస్ఎన్ఎల్, మిగిలినది సిడిఎ ప్యాట్రన్లో ఇవ్వాలన్నఅ ంశంపై విభేదాలు వున్నాయనీ ఈ అంశం డిఓపి & పిడబ్ల్యు, లామినిట్రీ పరిశీలనలో ఉన్నదనీ, కనుక డిసెంబరు 2009లో విలీన ప్రక్రియ పూర్తయ్యేలా చూస్తామనీ వ్రాతపూర్వక హామీ ఇవ్వడంలో ఆందోళననుజాయింట్ఫోరం వాయిదా వేసింది.

# TELEPHONE SUBSCRIBERS' GROWTH IN INDIA

## From March 2007 to January 2009

### Status of Wire-Line Telephones in India from March 2007 to January 2009

| Company | Mar' 07 | Market Share | Mar '08 | Market Share | Growth in 12 months | Jan '09 | Market Share | Growth in months |
|---|---|---|---|---|---|---|---|---|
| BSNL | 33738604 | 82.74 | 31552296 | 80.05 | -6.48 | 29291013 | 77.59 | -7.17 |
| MTNL | 3725146 | 9.14 | 3678370 | 9.33 | -1.26 | 3523344 | 9.33 | -4.21 |
| Bharti Airtel | 1871387 | 4.59 | 2283326 | 5.79 | 22.01 | 2658818 | 7.04 | 16.44 |
| Reliance | 568179 | 1.39 | 873969 | 2.22 | 53.82 | 1090404 | 2.89 | 24.76 |
| Vodafone Essar | 0 | 0.00 | 0 | 0.00 | | 0 | 0.00 | |
| Tata Teleservices | 527256 | 1.29 | 722951 | 1.83 | 37.12 | 889787 | 2.36 | 23.08 |
| Idea | 0 | 0.00 | 0 | 0.00 | | 0 | 0.00 | |
| Aircel | 0 | 0.00 | 0 | 0.00 | | 0 | 0.00 | |
| Spice | 0 | 0.00 | 0 | 0.00 | | 0 | 0.00 | |
| BPL | 0 | 0.00 | 0 | 0.00 | | 0 | .00 | |
| HFCL | 191559 | 0.47 | 147595 | 0.37 | -22.95 | 158162 | 0.42 | 7.16 |
| Shyam | 154194 | 0.38 | 157456 | 0.40 | 2.12 | 138747 | 0.37 | -11.88 |
| **Monthwise Total** | **40776325** | | **39415963** | | **-3.34** | **37750275** | | **-4.23** |


*With Best Compliments From:*

**Ph. 08578-222827**
**Cell: 94402 71936**

**M/s. RANCOM**

Prop.: **R. SRIRAMULU NAIDU**

**3-721, Nagari Street, Srikalahasthi**

*Specialised in*

***HDD Works as well as open trenching and associate works***

## Status of Wireless Telephones in India from March 2007 to January 2009

| Company | Mar' 07 | Market Share | Mar '08 | Market Share | Growth in 12 months | Jan '09 | Market Share | Growth in months |
|---|---|---|---|---|---|---|---|---|
| BSNL | 30985147 | 18.66 | 40789518 | 15.62 | 31.64 | 47584490 | 13.13 | 16.66 |
| MTNL | 2941826 | 1.77 | 3534084 | 1.35 | 20.13 | 4295954 | 1.19 | 21.55 |
| Bharti Airtel | 37141210 | 22.37 | 61984721 | 23.74 | 66.89 | 88382758 | 24.40 | 42.59 |
| Reliance | 28967672 | 17.45 | 45793676 | 17.54 | 58.09 | 66295374 | 18.30 | 44.77 |
| Vodafone Essar | 26441838 | 15.92 | 44126243 | 16.90 | 66.88 | 63340024 | 17.48 | 43.54 |
| Tata Teleservices | 16025731 | 9.65 | 24330231 | 9.32 | 51.82 | 32791172 | 9.05 | 34.78 |
| Idea | 14010551 | 8.44 | 24001573 | 9.19 | 71.31 | 36064046 | 9.95 | 50.26 |
| Aircel | 5514467 | 3.32 | 10610428 | 4.06 | 92.41 | 16761397 | 4.63 | 57.97 |
| Spice | 2728956 | 1.64 | 4210669 | 1.61 | 54.30 | 3952107 | 1.09 | -6.14 |
| BPL | 1070853 | 0.64 | 1294762 | 0.50 | 20.91 | 2007303 | 0.55 | 55.03 |
| HFCL | 127551 | 0.08 | 298809 | 0.11 | 134.27 | 385568 | 0.11 | 29.03 |
| Shyam | 95209 | 0.06 | 107104 | 0.04 | 12.49 | 434649 | 0.12 | 305.82 |
| **Monthwise Total** | **166051011** | | **261081818** | | **57.23** | **362294842** | | **38.77** |

## Status of Overall Telephone Subscribers in India from March 2007 to January 2009

| Company | Mar' 07 | Market Share | Mar '08 | Market Share | Growth in 12 months | Jan '09 | Market Share | Growth in months |
|---|---|---|---|---|---|---|---|---|
| BSNL | 64723751 | 31.29 | 72341814 | 24.07 | 11.77 | 76875503 | 19.22 | 6.27 |
| MTNL | 6666972 | 3.22 | 7212454 | 2.40 | 8.18 | 7819298 | 1.95 | 8.41 |
| Bharti Airtel | 39012597 | 18.86 | 64268047 | 21.39 | 64.74 | 91041576 | 22.76 | 41.66 |
| Reliance | 29535851 | 14.28 | 46667645 | 15.53 | 58.00 | 67385778 | 16.84 | 44.40 |
| Vodafone Essar | 26441838 | 12.78 | 44126243 | 14.68 | 66.88 | 63340024 | 15.83 | 43.54 |
| Tata Teleservices | 16552987 | 8.00 | 25053182 | 8.34 | 51.35 | 33680959 | 8.42 | 34.44 |
| Idea | 14010551 | 6.77 | 24001573 | 7.99 | 71.31 | 36064046 | 9.01 | 50.26 |
| Aircel | 5514467 | 2.67 | 10610428 | 3.53 | 92.41 | 16761397 | 4.19 | 57.97 |
| Spice | 2728956 | 1.32 | 4210669 | 1.40 | 54.30 | 3952107 | 0.99 | -8.14 |
| BPL | 1070853 | 0.52 | 1294762 | 0.43 | 20.91 | 2007303 | 0.50 | 55.03 |
| HFCL | 319110 | 0.15 | 446404 | 0.15 | 39.89 | 543730 | 0.14 | 21.80 |
| Shyam | 249403 | 0.12 | 264560 | 0.09 | 6.08 | 573396 | 0.14 | 116.74 |
| **Monthwise Total** | **206827336** | | **300497781** | | **45.29** | **400045117** | | **33.13** |


*With Best Compliments From:*

**Ph. 0877-2223247**
**Cell: 94410 88573**

# M/s. SRI SAI VANI CONSTRUCTIONS

Prop.: **B. GURUMOORTHY**

**8-297/B, Sathyanarayanapuram, Tirupati.**

*Specialised in:* ***Open trenching, Cable Laying & RCC Items***